www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 7 ఆగస్టు 2025
5
తూర్పుగోదావరి

జర్మనీలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జర్మనీలో శిక్షణతో కూడిన అప్రెంటీస్‌షిప్ ఉద్యోగాల కల్పన కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జివిడి.మురళీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జర్మనీలో అప్రెంటిస్‌షిప్ కింద యువతకు జర్మనీలో ప్రతిష్టాత్మకమైన ఉద్యోగాల్లో చేరే అవకాశం ఉండనున్నది. 18–28 మధ్య వయస్సులు 10వ తరగతి, ఇంటర్ (గణితం తప్పనిసరి), ఐటిఐలో లాజిస్టిక్స్, మెకాట్రానిక్స్, ప్లంబింగ్, హెచ్‌విఎసి, బేకర్స్, ఫుడ్ ప్రోసెసింగ్, డెంటల్ అసిస్టెంట్ చేసిన వారికి అవకాశం ఉందన్నారు. skillinternational@apssdc.in లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మరిన్ని వివరాలకు కమాండ్ కంట్రోల్ నంబర్లు 9988853335, 8712655686, 8790118349, 8790117279 సంప్రదించాలని సూచించారు. ఈ నెల 15వ తేదీ వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

సామాన్యులపై ధరాఘాతం

నిత్యావస సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. కందిపప్పు కొండెక్కింది. కూరగాయల ధరలూ మండిపోతున్నాయి. వంటనూనెలు సలసల కాగుతున్నాయి. ఆదాయం కంటే ఖర్చులు అధికమవంతో సామాన్యుల జీవనం మరింత దిగ జారి పోయింది. మరో వైపు పాలక ప్రభుత్వాల నుంచి ధరల నియంత్రణకు చొరవ కరువైంది.

- నిత్యావసర సరుకుల ధరలు పైపైకి
- కాగుతున్న వంటనూనెలు
- కొండెక్కిన కూరగాయలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

గతంలో ఎన్నడూ లేనివిధంగా నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెరిగిపోవడంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు విలవిల్లాడుతున్నారు. కిలో కందిపప్పు రూ.130 నుంచి రూ.150కు చేరింది. ఎండు మిర్చి రూ.180 నుంచి రూ.220కి చేరింది. చింతపండు రూ.110 నుంచి రూ.140కి చేరింది. శనగ పప్పు రూ.90 నుంచి రూ.100కు చేరింది. పెసలు రూ.115 నుంచి రూ.130, మినుములు రూ.110 నుంచి రూ.125, వేరుశనగ నూనె రూ.140 నుంచి రూ.160, ధనియాలు రూ.105 నుంచి రూ.120, నువ్వులు రూ.160 నుంచి రూ.170, పామాయిల్ రూ.80 నుంచి రూ.95, సన్ ఫ్లవర్ ఆయిల్ రూ.120 నుంచి రూ.150 చొప్పున ధరలు పెరిగాయి.

మరోవైపు కూరగాయలు కొండెక్కి కూర్చున్నాయి. వరదలు, వర్షాలు కారణంగా డిమాండ్‌కు తగ్గట్లుగా సరఫరా లేకపోవడం మరోవైపు శ్రావణ మాసం కావటంతో ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. కేజీ టమోటా కేజీ రూ.50కి చేరింది. గత నెలలో రూ.30ల చొప్పున విక్రయాలు జరిగాయి. వంకాయలు కేజీ రూ.40 నుంచి రూ.60కి చేరాయి. బెండకాయలు, కాకర, బీరకాయలు, గోరు చిక్కుళ్ళు, దొండ తదితర కూరగాయలు గత నెలలో 30 నుంచి రూ.35 మధ్యలో ఉండగా తాజాగా రూ.50 నుంచి రూ.60 చొప్పున విక్రయాలు జరుగుతున్నాయి. తీగ చిక్కుళ్ళు గత నెలలో కేజీ రూ.80 కాగా ప్రస్తుతం రూ.100 చొప్పున విక్రయాలు జరుగుతున్నాయి. కొత్తి మీర కట్ట రూ.30కి చేరింది. పుదీన కట్ట కూడా రూ.20కు తక్కువ లేదని వ్యాపారులు తెగేసి చెబుతున్నారు. గోంగూర, తోటకూర, పాలకూర తదితర ఆకు కూరలు 3 కట్టలు గతంలో రూ.15 కాగా ప్రస్తుతం రూ.20కి చేరాయి. మరోవైపు రోజువారీ డిమాండ్ ఆధారంగా ధరలు హెచ్చు తగ్గులు ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో పేద మధ్య తరగతి జీవన శైలి భారంగా మారింది. నిత్యావసర ధరల నియంత్రణ లేకపోవటంతో దళారులు రాజ్యమేలుతున్నారు. మరోవైపు పండిస్తున్న ధరలకు గిట్టుబాటు ధరలు రావటం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంకొక వైపు బియ్యం ధరలు భగ్గుమంటున్నాయి. ప్రధానంగా సన్నరకాల బియ్యం ధరలు కిలో రూ.65కు చేరాయి. చిల్లర దుకాణాల్లో కిలోల లెక్కన తీసుకుంటే వీటి ధర మరింత పెరుగుతుంది. హోల్‌సేల్ మార్కెట్లో 26 కిలోల బస్తా రూ.1600 నుంచి రూ.1800కు చేరింది. ప్రస్తుతం వస్తున్న ధాన్యాన్ని ఆవిరి ద్వారా తేమశాతం తగ్గించి మర పట్టించినవి విక్రయిస్తున్నారు. పాత బియ్యానికి డిమాండ్ ఉండటంతో కొందరు ఆవిరితో మరపట్టించిన బియ్యాన్ని కలిపి విక్రయిస్తున్నారు. ఒకే రకమైన బియ్యాన్ని వివిధ బ్రాండ్ల పేరుతో - ఆకర్షణీయమైన సంచుల్లో నింపి ధరలు పెంచి విక్రయిస్తున్నారు.

నెలవారీ ఇంటి బడ్జెట్ రూ.18 వేలు

మా ఇంట్లో నలుగురు కుటుంబ సభ్యులు ఉంటున్నాము. నిత్యావసర సరుకుల కొనుగోలుకు కనీసంగా రూ.10వేలు వెచ్చించక తప్పట్లేదు. విద్యుత్, పాల బిల్లు కలిపి మరో రూ.3వేలతో కలిపి రూ.13వేలకు ఇంటి పన్నులు పెరగటంతో ఇంటి అద్దె గతంలో రూ.4500 ఉండగా మరో రూ.500 పెరిగి రూ.5వేలకు చేరింది. ఇక వైద్యం ఇతరాలు సంగతి తెలిసిందే. ఇప్పటికైన ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలి.

-కె.రామారావు, రాజమహేంద్రవరం

ధరల నియంత్రణపై దృష్టి పెట్టాలి

పాలక ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామనే ప్రచారం విస్తృతంగా చేస్తున్నాయి. మరోవైపు పన్నులు, ఛార్జీల రూపంలో వసూలు చేస్తున్నాయి. నిత్యావసర సరుకుల ధరలేమో ఆకాశాన్నంటుతున్నాయి. ప్రతి కుటుంబంలో భార్యభర్తలు ఇద్దరూ కష్టపడినా కుటుంబ ఖర్చులకోసం ఇబ్బందులు తప్పటం లేదు. పాలకులు ధరల నియంత్రణపై దృష్టి సారించాలి.

-జి.రమేష్, ఆర్యాపురం, రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

263 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం అర్బన్ ఓటర్లకు మరింత సౌలభ్యం కల్పించే దిశగా 263 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదన చేసినట్లు కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. బుధవారం క్షేత్రస్థాయిలో వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలో ప్రస్తుతం 241 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు ప్రత్యేక సార్వత్రిక పునఃసమీక్ష ప్రక్రియను అనుసరించి ఓటర్ల జాబితాకు అనుగుణంగా వారికి సమీపంలో పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. అర్బన్ అసెంబ్లీ నియోజక వర్గంలో హేతుబద్ధీ కరణలో భాగంగా 241 కేంద్రాలను పునర్విభజించి, 5 కొత్తగా ప్రదేశ మార్పు, 22 కొత్త పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు, 62 కేంద్రాల విలీనం/తొలగింపు వంటి మార్పులు చేపట్టామన్నారు. తద్వారా మొత్తం 263 పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఓటర్ల సంఖ్య, ఇంటి నంబర్లు, భౌగోళిక పరిస్థితులు, సౌకర్యాలు వంటి అంశాల ఆధారంగా ఓటర్ల నివాస ప్రాంతాలకు సమీపంలో పోలింగ్ కేంద్రాల ఏర్పాటును దృష్టిలో పెట్టుకుని ఈ మార్పులు ప్రతిపాదించినట్టు తెలిపారు. మార్పులు చేర్పులు ఓటర్లకు మరింత సౌకర్యం కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలలో భాగమన్నారు. మార్పులు చేర్పులపై రాజకీయ పార్టీల సూచనలు పరిగణనలోకి తీసుకుంటామని, వారి అభిప్రాయాలు స్వీకరించి తుది ప్రతిపాదనలు రూపకల్పన జరుగుతుందని, ప్రజలకు సంబంధిత వివరాలను విస్తృతంగా తెలియజేస్తామన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో ప్రస్తుత పోలింగ్ కేంద్రాలు 1581 ఉండగా, వాటిలో మార్పు చేర్పుల నియోజక వర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ప్రతిపాదించిన పోలింగ్ కేంద్రాల ప్రాంతం మార్పు 18, పేరు మార్పు 41, కొత్తగా 217, విలీనం/తొలగింపు 138, మొత్తం మార్పులు జరిగినవి 414 హేతుబద్దీకరణ జరిగిన అనంతరం 1798 పోలింగ్ కేంద్రాలు ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఈ పర్యటనలో అర్బన్ తహశీల్దార్ పిహెచ్‌జిఆర్.పాపారావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎపిఎన్‌జిఒ ఎన్నికలకు సమాయత్తం

గోపాలపురం : ఎపిఎన్‌జిఒ ఎన్నికలకు సమాయత్తం కావాలని సంఘం తాలూకా యూనిట్ అధ్యక్షులు, జెఎసి ఛైర్మన్ జోడాల వెంకటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. 2025 నుంచి 2028 సంవత్సర కాలానికి సంబంధించి తాలూ కా ఎన్నికలు ఈ నెల చివరి వారంలో జరుగుతు న్నట్లు తెలిపారు. గెజిటెడ్–నాన్ గెజిటెడ్ ఉద్యోగులు తమ మెంబర్షిప్ అమౌంట్ చెల్లించి యూనియన్‌లో జాయిన్ అవ్వాలని కోరారు. ఎన్ని కలలో పోటీచేసేవారు, యూనియన్‌లో ఉండా లని అనుకునేవారు సచివాలయ, వివిధ కార్యా లయాల్లో పనిచేసేవారు, క్లాస్ 4 నుంచి మండల స్థాయి ఉద్యోగుల వరకు సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. కేవలం రూ.300 సభ్యత్వంతో యూనియన్‌లో చేరాలని, తద్వారా భవిష్యత్‌లో జరిగే పోరాటాల్లో భాగస్వాములుగా చేరాలని ఆయన కోరారు.

పంట నమోదుపై సిబ్బందికి శిక్షణ

గోపాలపురం : ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో పంట నమోదు కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయాలని పంట కోత ప్రయోగాలు పార దర్శకంగా నిర్వహించాలని వ్యవసాయ అధి కారి ఏసుబాబు, సహాయ గణాంక అధికారి జోడాల వెంకట్ అన్నారు. బుధవారం పంట కోత ప్రయోగాలపై వ్యవసాయ సహాయకులు, ఉద్యాన వన సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయోగాలు చేసే సమయంలో రైతుల సహకారం తీసుకోవాలన్నారు. వారి ప్రమేయం లేకుండా ప్రయోగం పూర్తి కాదన్నారు. ఫారం 1, 2, 3లను సమయానికి పూర్తి చేసి తహశీల్దార్ కార్యాల యంలో అందించాలని కోరారు. ప్రయోగాల సామగ్రి జాగ్రత్త పరుచుకొని ప్రయోగాలు పంట నమోదు సమయానికి పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, ఉద్యాన వన సహాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కేన్సర్ నిర్ధారణా పరీక్షలు

ప్రజాశక్తి - రాజానగరం

రాజా కాండ్రేగుల జోగి జగన్నాథ బహుదూర్ అన్నదానంలో పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో కేన్సర్ నిర్ధారణా పరీక్షలు నిర్వహిం చారు. బుధవారం ఈ వైద్య శిబిరాన్ని స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పి రామకృష్ణ ప్రారంభించారు. ఈ శిబిరంలో మెమోగ్రఫీ, పాప్స్మియర్, ఎక్సరే పరీక్షలు నిర్వహిం చారు. ఆత్మ బంధువుల సేవా సంఘం క్రింద హైదరాబాద్ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సారథ్యంలో నిర్వహించారు. ఈ శిబిరంలో 59 మంది పురు షులు, 39 మంది మహిళలు వైద్య పరీక్షలు చేయిం చుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ ప్రసన్న వీరయ్యగౌడ్, ఎస్ఐ నాగార్జున, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న క్రైం బ్రాంచ్ డిఎస్‌పి

మీడియాతో మాట్లాడుతున్న తానేటి వనిత

స్థాయిని మించిన వ్యాఖ్యలు తగవు

ప్రజాశక్తి - నల్లజర్ల

తొలిసారి ఎంఎల్ఎగా ఉండి నియోజకవర్గం నుంచి ఎంపికైన వ్యక్తి జగన్ స్థాయిని మరచి వ్యాఖ్యలు చేయడం తగదని మాజీ హోంమంత్రి తానేటి వనిత అన్నారు. బుధవారం మండల వైసిపి అధ్యక్షుడు వెల్లంకి సుబ్రహ్మణ్యం స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ధూబచర్లలో రోడ్డు పక్కన కొబ్బరి బొండాలు విక్రయించుకుని జీవనం సాగిస్తున్న దొబ్బిడి పెద్దిరాజు మృతికి అధికార పార్టీ నాయకుల వేధింపులే కారణమని ఆమె ఆరోపించారు. స్థానిక కార్యదర్శితో ఒత్తిడి చేసి భయభ్రాంతులకు గురిచేసి అతని మృతికి కారణమయ్యారని అన్నారు. స్థానిక ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు చేసిన వ్యాఖ్యలు దారుణమన్నారు. మాజీ ఖైదీ జగన్ అని అంటున్న ఆయన జైలుకు వెళ్లివచ్చిన చంద్రబాబును ఏమనాలని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధిగా ఉన్నప్పుడు ఆచితూచి మాట్లాడడం మంచిదన్నారు. అధికారం శాశ్వతం కాదని గుర్తుంచుకుంటే మంచిదని సలహా ఇచ్చారు. మీ మాట తీరును మీ పరిపాలన విధానాన్ని ప్రజలు పరిశీలిస్తున్నారని, ఆ ప్రజలే ఓటు హక్కుతోనే మీకు సమాధానం చెబుతారని ఆమె హెచ్చరించారు.

సారా రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

ప్రజాశక్తి - కొవ్వూరు

సారా రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా పని చేస్తున్నామని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సిహెచ్.లావణ్య తెలిపారు. బుధవారం స్థానిక ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేసి కేసుల పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 240 గ్రామాల్లో సారా తయారీ, విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తించామని అన్నారు. వీటిలో ఎ కేటగిరిలో 30 గ్రామాలు సారా తయారు చేస్తున్నట్లు, 42 గ్రామాల్లో తయారీ గ్రామాలను బి కేటగిరి గాను, 168 గ్రామాల్లో నాటు సారా విక్రయాలను సి కేటగిరిగాను విభజించామన్నారు. ఇప్పటికే 172 గ్రామాల్లో సారా రహిత గ్రామాలుగా ప్రకటించామన్నారు. సెప్టెంబర్ నెలాఖరి నాటికి జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా మార్చేందుకు కార్యాచరణతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 44 పోస్టులు ఎక్సైజ్ శాఖలో ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం పని చేస్తున్న వారిలో 90 శాతం పైగా 58 సంవత్సరాల పైబడిన వారే అధికంగా ఉన్నారన్నారు. ఉన్న సిబ్బందిని సర్దుబాటు చేసుకుంటూ నవోదయం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గోదావరి లంకల్లో నాటు సారా తయారీపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మద్యం దుకాణాలు, బార్లపై సమగ్ర పర్యవేక్షణ కోసం ఎక్సైజ్ ఐ యాప్ రూపొందించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జనవరి ఒకటో తేదీ నుంచి ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 1,016 సారా కేసులను నమోదు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కేసుల్లో 921 మందిని అరెస్ట్ చేసి, 13,323 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామన్నారు. 27 వేల కేజీల నల్ల బెల్లం,ను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఇప్పటివరకు 966 మందిపై బైండవర్ కేసులు నమోదు చేసి ముగ్గురిపై పీడీ యాక్ట్‌ను నమోదు చేశామన్నారు. గత అక్టోబర్ 16 నుంచి ఈనెల 5వ తేదీ వరకు 553 బెల్ట్ షాపులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసుల్లో 565 మందిని అరెస్ట్ చేశామన్నారు. 1800 లీటర్ల మద్యం, 250 లీటర్ల బీరును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

రికార్డులను పరిశీలిస్తున్న ఎక్సైజ్ జిల్లా అధికారి లావణ్య

ఘనంగా జక్కంపూడి జయంతి

ప్రజాశక్తి - కడియం

మండలంలోని బుర్రిలంక గ్రామంలో మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు 72వ జయంతి సందర్భంగా వైసిపి యువజన విభాగం రూరల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి శివాజీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, పార్లమెంటు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, వైసిపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా పాల్గొన్నారు. రక్తదానం చేసిన యువకులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చందన నాగేశ్వర్, ఆకుల వీర్రాజు, గిరజాల బాబు, వై.స్టాలిన్, సాపిరెడ్డి సూరిబాబు, తాడాల చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు. అలాగే జేగురుపాడు గ్రామంలో గ్రామంలోని జక్కంపూడి నిలువెత్తు విగ్రహానికి గ్రామ సర్పంచ్ వై.స్టాలిన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు ఆకుల సుధాకర్, మాజీ ఎంపిటిసి నాగిరెడ్డి వీరశివాజీ, గ్రామస్తులు పాలపర్తి ప్రకాష్, పుట్టా బుజ్జి, బుడ్డిగ లక్ష్మణరావు, మారిశెట్టి నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతను అభినందిస్తున్న వైసిపి నేతలు

20 శాతం కోటాను కొనసాగించాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

పిహెచ్‌సిలలో పనిచేస్తున్న ఇన్‌సర్వీస్ డాక్టర్ల పీజీ కోటా 20 శాతాన్ని యథాతదంగా కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల డాక్టర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మౌనిక బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ ఏడాది నుంచి పిహెచ్‌సిలలో విధులు నిర్వరిస్తున్న డాక్టర్ల పీజీ కోటాను 20 శాతం నుంచి 15 శాతానికి తగ్గించేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. కేవలం జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పీడియాట్రిక్స్, గైనకాలజీ, అనస్తీషియా, ఎమర్జెన్సీ మెడిసిన్ మరియు రేడియాలజీ వంటి ఏడు క్లినికల్ శాఖలకే పరిమితం చేశారని అన్నారు. గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌సర్వీస్ పీజీ కోటాపై ఏ నిర్ణయం అయిన ఎపిపిహెచ్‌సిడిఎ ప్రతినిధులతో సంప్రదింపులు జరిపిన తరువాతే నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చిందని ఆమె గుర్తు చేశారు. అయితే ఉన్నతాధికారులు ఏ విధమైన అధికారిక సమాచారం లేకుండా మీడియా ద్వారా కోటాను 15 శాతానికి తగ్గించినట్లు ప్రకటించడం దారుణమన్నారు. ఈ నిర్ణయం గిరిజన, పల్లెటూర్లలో పనిచేస్తున్న వైద్యులను నిరుత్సాహానికి గురి చేస్తుందన్నారు. వనరులు లేని పరిస్థితుల్లో సేవలందిస్తున్న వైద్యుల యొక్క విద్యా అవకాశాలు తగ్గిపోతాయని ఆమె అభిప్రాయపడ్డారు. తమకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆరోగ్య మంత్రి సత్యకుమార్‌యాదవ్ ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని కోరారు.

కొండెక్కిన పూల ధర

ప్రజాశక్తి - కడియం

పెళ్లిళ్లు, శుభముహూర్తాలు, శ్రావణ శుక్రవారం వ్రతాలు ఒకేసారి రావడంతో పూల ధరలకు రెక్కలు వచ్చాయి. కడియపులంక అంతర్రాష్ట్ర పూల మార్కెట్ అమ్మకం, కొనుగోలుదారులతో బుధవారం కిక్కిరిసిపోయింది. ప్రస్తుత సీజన్‌లో ఉభయగోదావరి జిల్లాల్లో పూల దిగుబడులు అంతగా లేకపోవడంతో కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలతో పాటు చిత్తూరు జిల్లా నుంచి బంతి, చామంతి, గులాబీ వంటి రకాలను టన్నులు కొలది మార్కెట్‌కు దిగుమతి చేసుకుంటున్నారు. అలాగే వివాహాది శుభకార్యాలకు కావలసిన డెకరేషన్ పువ్వులను బెంగళూరు ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా దిగుమతి చేసుకుంటున్నారు. అలాగే శ్రావణ శుక్రవారంకు కావలసిన పూల కొనుగోలు నిమిత్తం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ తదితర జిల్లాలతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి వ్యాపారులు వచ్చి పూలను కొనుగోలు చేసి తీసుకువెళుతున్నారు. ఆర్డర్లపై స్థానిక పూల వ్యాపారులు ఆర్‌టిసి బస్సులు ద్వారా ఎగుమతులు చేపట్టారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గల కడియం, ఆలమూరు, ఆత్రేయపురం మండలాలలో సాగయ్యే కనకాంబరం, లిల్లీ, మల్లి, జాజులు, గులాబీ వంటి పూల పంటలు దారుణంగా దిగుబడి తగ్గింది. అందువల్ల ప్రస్తుత సీజన్లో వాటి ధరలు మరింత అధికమయ్యాయి. బుధవారం కడియపులంక పూల మార్కెట్లో పూల ధరలు ఈ విధంగా ఉన్నాయి. చామంతి కేజీ రూ.400–450, వైట్ చామంతి రూ.460, ఎరుపు చామంతి రూ.400, నీలం చామంతి రూ.300, బంతి రూ.100 నుంచి 120, కనకాంబరాల బారు రూ.150 నుంచి 170, గులాబీ రూ.250, జాజులు రూ.600, లిల్లీ రూ.450, మల్లి రూ.1000, హైబ్రిడ్ గులాబీ కట్ట రూ.250 ధర పలుకుతోంది.

మార్కెట్ లో పూలు అమ్ముతున్న వ్యాపారులు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - గోకవరం

మండలంలోని 11/కెవి మల్లవరం లోకల్ ఫిడర్ పరిధిలో కొత్త లైన్ వేయడానికి శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎపిఇపిడిసిఎల్ ఇఇ జెపిబి.నటరాజన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని కొత్తపల్లి, రాజుపాలెం, కామరాజుపేట, సూదికొండ, గంగంపాలెం, ఠాకూర్‌పాలెం, జగన్నదపురం, మల్లవరం, భూపతిపాలెం, శివరాంపట్నం గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని తెలిపారు.

కార్టూ'నిజం'

పొలం గట్లపై మొక్కల పెంపకం

ప్రజాశక్తి - రాజానగరం

ప్రకృతి పరిరక్షణలో భాగంగా పొలం గట్లపై మొక్కల పెంచేందుకు దృష్టి సారించాలని కలెక్టర్ పి.ప్రశాంతి సూచించారు. బుధవారం మండలంలో 25 సెంట్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన అకిరా మియావాకి మొక్కల పెంపకం ప్రదేశాన్ని, పామ్ పాంట్, ఎస్‌డబ్ల్యూపిసి షెడ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా అకిరా మియావాకి మొక్కల పెంపకం ఒక విశిష్ట ఆలోచనామార్గమని అన్నారు. సరైన వాతావరణంలో మొక్కల పెంపకాన్ని చేపట్టడం వలన మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. రాజానగరం ప్రాంతంలో మొక్కల ఎదుగుదల తీరును పరిశీలించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. నీటి నిల్వల సామర్థ్యం పెంచేలా పామ్ పాంట్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. అలాగే లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ విధానం అమలులోనూ మరింత సమర్థతను తీసుకురావాలని, పరిధిని పెంచి నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని అధికారులకు సూచించారు. పొలం గట్లు వద్ద కూడా మొక్కల పెంపకం కోసం దృష్టి పెట్టాలన్నారు. అకిరా మియావాకి పద్ధతిలో మొత్తం 2,970 మొక్కలు నాటడం జరిగిందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. నాటిన మొక్కలలో జామి, వెంగం, బిల్లా, మర్రి, నర్ర, గిలగిల, మద్ది చెట్టు, తామర, మందార, దేవదారు, తులసి, వేప, గంధ తగర వంటి వివిధ రకాల మొక్కలు ఉన్నాయి. ఈ సందర్భంగా సందర్శకుల రిజిస్టర్‌లో క్షేత్ర స్థాయిలో అధికారులు, సిబ్బంది పనితీరును ప్రశంసిస్తూ వివరాలను కలెక్టర్ స్వయంగా నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ ఎం.నాగమల్లేశ్వరరావు, ఎంపిడిఒ జె.ఎ.ఝాన్సీ, తహశీల్దార్ జిఎల్ఎస్. ఝాన్సీ, సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కల పెంపకాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

శ్రావణ పట్టినీ తీసుకెళ్తున్న ప్రముఖులు, మహిళలు

కోట సత్తెమ్మకు శ్రావణ పట్టి

ప్రజాశక్తి - నిడదవోలు రూరల్

శ్రావణమాసం సందర్భంగా జిల్లా, నిడదవోలు బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కోట సత్తెమ్మకు శ్రావణ పట్టి అందజేశారు. మేళతాళాలతో వివిధ రకాల పండ్లు, స్వీట్లు, పసుపు కుంకుమ గాజులు, పువ్వులు అందించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త దేవులపల్లి వెంకట్రావు, కార్యనిర్వహణాధికారి వి.హరిసూర్యప్రకాష్‌రావు, ప్రధానార్చకులు శివకోటి అప్పారావు శర్మ, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు జోషుల సుబ్రమణ్యం, కార్యదర్శి కాలగా సుబ్రహ్మణ్యం, జిల్లా బ్రాహ్మణ మహిళా సంఘం నాయకులు అధ్యక్షురాలు ముదునూరి వాణిశ్రీ, కార్యదర్శి పి.గీతావరలక్ష్మి నిడదవోలు బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శివవాదానీ, కార్యదర్శి కందికొండ లోక భాస్కర్, పొన్న సుబ్రహ్మణ్యం సిద్ధాంతి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

చాగల్లు మండలంలోని ఎస్.ముప్పవరం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. అనంతరం పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ అనూష, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎఎన్ఎం పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** మండలంలోని వెలగదుర్రు, దమ్మెన్ను గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. చిన్నారులకు పౌష్టికాహర కిట్లు అందజేశారు. ఆయా గ్రామాల్లో జరిగని కార్యక్రమాల్లో సర్పంచ్ గురజర్ల వీరవెంకటసత్యనారాయణ, ముదునూరి రవీంద్రరాజు, దొడ్డ పోసి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బాల సరస్వతి, పంచాయతీ కార్యదర్శి త్రివేణి, పాల్గొన్నారు. **పెరవలి** మండలంలోని కానూరు అంగన్‌వాడీ 1, 2 కేంద్రాల్లో పిహెచ్‌సి వైద్యాధికారి పి.తేజశ్రీ అధ్యక్షతన తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కె.జయమణి, ఎ.రాజమోహన్, సూపర్‌వైజర్ కెవి.నాగేశ్వరావు, ఎఎన్ఎంటికోమలి, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పురుగు మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - నల్లజర్ల

మండలంలోని దూభచర్ల గ్రామానికి చెందిన దొబ్బిడి పెద్దిరాజు(42) గత నెల 30వ తేదీన పురుగుమందు తాగాడు. నాటి నుంచి అతను ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని ఆరోగ్యం విషమించి బుధవారం మృతి చెందినట్లు సిఐ బాలాశౌరి తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇదిలావుంటే, మృతుడు పెద్దిరాజు ఆత్మహత్యపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గత కొన్నేళ్లుగా స్థానిక డైట్ కళాశాల రోడ్లో కొబ్బరి బోండాలు, చెరుకు రసం విక్రయాలు చేస్తూ పెద్దిరాజు జీవనాన్ని సాగిస్తున్నాడు. అయితే ఆ దుకాణం తమకు అడ్డుగా ఉందని పక్కన ఉన్న కాంప్లెక్స్ నిర్వాహకులు పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బందిపై ఒత్తిడి చేసినట్లు తెలుస్తోంది. దీంతో ఇతనిపై పంచాయతీ, సచివాలయ సిబ్బంది ఒత్తిడి చేయడంతో మనస్థాపానికి గురియైన పెద్దిరాజు గత నెల 30న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. నాటి నుంచి ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి బుధవారం మృతి చెందాడు. అతను మృతిపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య రాజకీయ విమర్శలు ప్రారంభం అయ్యాయి. ఈ నేపథ్యంలో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీలో భద్రపరిచారు.

15 టన్నుల పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - రాజానగరం

మండల పరిధిలోని ఆటోనగర్ సమీపంలో లారీలో తరలిస్తున్న 15 టన్నుల పిడిఎస్ బియ్యాన్ని పౌర సరఫరాల శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విజయవాడ నుంచి రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారని సమాచారం రావడంతో జాతీయ రహదారి దివాన్ చెరువు సమీపంలో పౌర సరఫరాల అధికారులు తనిఖీలు చేపట్టారు. దీనిలో భాగంగా లారీలో తరలిస్తున్న పిడిఎస్ బియ్యం 324 సంచులలో 15,190 కేజీలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. బియ్యం విలువ రూ.6,98,740, లారీ విలువ రూ.12 లక్షలు ఉంటుందని మండల పౌర సరఫరాల అధికారి గులుగూరి బాపిరాజు తెలిపారు. సంబంధిత బియ్యం యజమానులపై 6 ఎ కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. బియ్యాన్ని గొడౌన్‌కు తరలించి వాహనాన్ని రాజానగరం పోలీసులకు అప్పగించినట్లు బాపిరాజు తెలిపారు.

పురుగు మందుల షాపులో తనిఖీలు

ప్రజాశక్తి - గోకవరం

మండలంలోని బావాజీపేట గ్రామంలో రామ్ విజయ్ ఎంటర్ప్రైజస్ పురుగుల మందులు షాపుపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, వ్యవసాయశాఖ అధికారులు తనిఖీలు చేశారు. అనధికారంగా గొడన్‌లో నిలవ చేసిన సుమారు రూ.10,33,249 విలువ చేసే పురుగుల మందులతోపాటు, గొడౌన్‌ను సీజ్ చేశారు. గొడౌన్ యజమానిపై కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ ఎస్ఐ జి.మధుబాబు, అసిస్టెంట్ జియోలజిస్టు ఎస్.లక్ష్మినారాయణ, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

ముగ్గురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

ప్రజాశక్తి - ఆలమూరు

216 ఎ జాతీయ రహదారిపై మండలంలోని జొన్నాడ సెంటర్ కూడలిలో సిఐ సిహెచ్.విద్యాసాగర్, ఎస్ఐ జి.నరేష్ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా వాహనాలను బుధవారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ముగ్గురిపై కేసులు నమోదు చేశారు.

ఓవర్ లోడు ఆటోలపై కేసులు

ప్రజాశక్తి-కోటనందూరు

విద్యార్థినీ విద్యార్థులను ఆటోలపై అధిక సంఖ్యలో ఎక్కించుకొని తరలిస్తున్న ఆటోలపై సిఐ ఎం.గీతా రామకృష్ణ బుధవారం కేసులు నమోదు చేశారు. బుధవారం కాలేజీలు, స్కూల్స్‌కు తిరిగే వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అధిక సంఖ్యలో విద్యార్థులు ఎక్కించుకోవడంతో పాటు రికార్డులు సక్రమంగా లేనివాటిపై కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్క్మి విజయ్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

కాల్పుల్లో నిందితుని అరెస్ట్

ప్రజాశక్తి-శంఖవరం

పెదమల్లాపురం పంచాయతీ శంగాధరలో ఇటీవల భార్యాభర్తలపై నాటు తుపాకీతో కాల్చిన ఘటనలో నిందితుని అరెస్టు చేసినట్టు డిఎస్‌పి శ్రీహరిరాజు తెలిపారు. చంద్రయ్య భార్య సూర్యవతికి నిందితుడు మణికుమార్‌కు వివాహేతర సంబంధం ఉంది. ఇటీవల మణికుమార్‌కు ఆమె దూరంగా ఉంటూ భర్తతో కాపురం చేసుకుంటోంది. ఈ నేపథ్యంలో మణికుమార్ సూర్యావతిపై కక్ష పెంచుకున్నాడు. ఈ నెల 3న భార్యాభర్తల్దిరూ ఇంటి వద్ద నిద్రిస్తుండగా మణికుమార్ నాటు తుపాకితో వారిపై కాల్పులు జరిపి పరారయ్యాడు. ఈ ఘటనలో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. నిందితుడు మణికుమార్‌ను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. అతని నుంచి నాటు తుపాకీ, మందు గుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్టు డిఎస్‌పి తెలిపారు. ఈ సమావేశంలో ప్రత్తిపాడు సిఐ సూరి అప్పారావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-గొల్లప్రోలు

గొల్లప్రోలులో బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. కోసిరెడ్డి అప్పలరాజు ఇంట్లో వెంకటలక్ష్మి దేవి వంట చేసింది. గ్యాస్ ఆఫ్ చేయడం మర్చిపోయింది. కొంతసేపటి తర్వాత స్టవ్ వెలిగించగా మంటలు వ్యాపించడంతో ఇద్దరికీ గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు వారిని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-యానాం

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కురసాంపేట గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కె.కుమార్ కుటుంబాన్ని స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ బుధవారం పరామర్శించారు. మృతుని కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

ఉత్తమ వైద్యసేవలకు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి - అమలాపురం

వైద్యులకు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

ప్రపంచ జనాభా దినోత్సవం-2025ను పురస్కరించుకుని జిల్లాలో ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం గర్భా ధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం అంతరం అనే ఇతివృత్తంతో ఉత్తమ వైద్య సేవ లందించిన సిబ్బందికి నగదు ప్రోత్సాహకాలు ప్రశంసాపత్రాలు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ చేతుల మీదుగా బుధవారం బహూకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సేవల పట్ల ఉత్తమ పనితీరు కనబరిచిన స్థానిక ప్రాంతీయ ఆస్పత్రికి చెందిన డాక్టర్ బి.వీరభద్రుడుకు, నగదు ప్రోత్సాహకం రూ.8 వేలు, అదేవిధంగా రామచంద్ర పురం ప్రాంత ఆసుపత్రికి చెందిన డాక్టర్ ఎస్ ప్రవీణ్‌కు నగదు ప్రోత్సా హకంగా రూ.7 వేలు, ప్రశంసా పత్రాలు బహుక రించారు అదేవిధంగా స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి సిబ్బంది ఆర్ఎం సిహెచ్.కౌన్సిలర్ రమాదేవి, రామచంద్రపురం పిపి యూనిట్ ఎఎన్ఎం కె.సులోచన, కాట్రేనికోన పిహెచ్‌సి ఆశా పి.వరలక్ష్మికి, సఖినేటిపల్లి పిహెచ్‌సి ఎంఎల్‌హెచ్ పి. కుమారి జె.సుస్మిత నగదు ప్రోత్సా హకంగా ఒక్కొక్కరికి రూ.2500 చొప్పున 4 సిబ్బందికి ప్రశంసా పత్రాన్ని అందించారు. ముగ్గురు అంత కన్నా ఎక్కువ మంది పిల్లలను కన్నా దంపతులను మూడు జంటలను లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసి రొక్కల హేమలత, సిహెచ్.రాధా కుమారి, ఎస్.వెంకట మ్మలకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున నగదు ప్రోత్సాహకాలు, ప్రశంసా పత్రాలు బహూకరించారు. కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులు పాటించిన మూడు కుటుంబాలైనా భీమవరపు గణపతమ్మ, ఎన్. రాజమ్మ, ఉండ్రాజవరపు గీతలకు ఒక్కొక్కరికీ రూ.5 వేల చొప్పున నగదు పురస్కారం ఉత్తమ సేవ ప్రశంసా పత్రాలు బహూకరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం.దుర్గా రావు దొర, జిల్లా వైద్య సేవల సమన్వయ అధికారి డాక్టర్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలు నివారణకు రహదారి భద్రతా ప్రమాణాలు పాటించాలి

కోనసీమ జిల్లాలో ఎదురు లంక బిదిండి జాతీయ రహదారి 216 పై ప్రమాదాలు నివారణకు రహదారి భద్రతా ప్రమాణాలు పాటించడంతోపాటు జంక్షన్లు అభివృద్ధి చర్యలు చేపట్టాలని జాతీయ రహదారుల సిబ్బందిని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జాతీయ రహదారి భద్రతపై భద్రత జంక్షన్ల అభివృద్ధి, చించినాడ బ్రిడ్జి మరమ్మతు పనులు వివిధ సర్వీస్ రోడ్ల నిర్మాణాల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 216 జాతీయ రహదారి రాజోలు బైపాస్ రోడ్డు ప్రారంభం నుంచి పాసర్లపూడి వరకు ఆక్రమణల తొలగింపు, జంక్షన్ల అభివృద్ధి పనులను ఆగస్టు నెలాఖరు నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు. చించినాడ వంతెన పరిస్థితి ఆరా తీసి పెడల్స్ బేరింగ్లు ఏర్పాటు మర మ్మతుపనులను నవంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేసి రాకపోకపునరుద్ధరించాలనిలని టాటా ప్రాజెక్ట్ అధికారులకు సూచించారు. అమలాపురం బిబి ముమ్మిడివరం బైపాస్ జంక్షన్లను ప్రాపర్‌గా సరిచేసి జాతీయరహదారి భద్రతను మెరుగుపరచాలన్నారు ఒక నెలలో భద్రతా సమస్యల పట్ల చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వద్ద బైపాస్ రోడ్డుకు సర్వీస్ రోడ్డును వేయాలని జాతీ య రహదారుల పీడీ సాయి శ్రీనివాస్ ను ఆదేశించారు. 216 పై ప్రమాదాలు సంఖ్య పెరుగు తూ ఆందోళనకర పరిస్థితులను సృష్టిస్తుందని దీని దష్టిలో ఉంచుకొని నివారణ చర్యలు పూర్తిస్థాయిలో బలోపేతం చేయాలన్నారు ఈ కార్యక్రమం లో జాతీయ రహదా రుల విభాగం అసిస్టెంట్ ఇంజనీర్ వెంకట రమణ, టాటా ప్రాజెక్ట్ ప్రతినిధి గోపాల్, భూ సేకరణ విభాగం సూపరింటెండెంట్ ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు..

ఫోటోలో పెదపట్నం లంక హై స్కూల్లో యుటిఎఫ్ సభ్యత్వ నమోదు

బదిలీ అయిన ఉపాధ్యాయుల జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి -మామిడికుదురు

బదిలీ అయిన ఉపాధ్యాయులకు రెండు నెలల జీతం చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌టివిఎ.సుబ్బారావు, జిల్లా కోశాధికారి సిహెచ్.కేశవరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పెదపట్నంలంక హై స్కూల్లో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. కోర్టు తీర్పు మేరకు 2003 డిఎస్‌సి వారికి పాత పింఛన్ అమలు చేయాలని, ఉపాధ్యాయులకు యాప్ భారం పూర్తిగా తొలగించాలని, విద్యాశక్తి కార్యక్రమాన్ని బాయ్ కాట్ చేయాలని డిమాండ్ చేశారు మామిడికుదురు మండల పరిధిలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సభ్యత్వ క్యాంపైన్ నిర్వహించారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు జి నాగేంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బి.పెద్దిరాజు, టిఆర్‌కె.గణపతి, మోహిద్దీన్ ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

నాగయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

ప్రజాశక్తి - అయినవిల్లి

ఉద్యమకారుడు కామ్రేడ్ మచ్చ నాగయ్య మరణం పేదలకు తీరని లోటని నాగయ్య ఆశయాలకై ప్రజలు ఉద్యమించాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేదంగి చిట్టిబాబు భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఇటీవల మృతి చెందిన ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చా నాగయ్య సంస్మరణ సభ బుధవారం అయినవిల్లి లంక గ్రామంలో నాగయ్య స్వగృహం వద్ద నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమ్మరి మాధవి, రమణ, పి డి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు, మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఏడిద రాజేష్, ముత్యాల శ్రీనివాసరావు, పౌర హక్కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జీవ వైవిధ్య పంటలను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రసాయనిక ఎరువులు లేని జీవ వైవిధ్య పంటలను ప్రోత్సహించడమే మేలని సహాయ వ్యవసాయ సంచాలకులు గౌతమ్ కుమార్ సూచించారు. వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ సమన్వయంతో, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్స్ (వి.ఎ.ఎ) మరియు విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లకు, ప్రకృతి వ్యవసాయం పై మూడు రోజుల శిక్షణా కార్యక్రమం బుధవారం ముగిసింది. **కొత్తపేట:** విఎఎ, విహెచ్ఎల శిక్షణలో భాగంగా మూడవరోజు బుధవారం కొత్తపేట సహాయ వ్యవసాయ సంచాలకులు కార్యాలయంలో కొత్తపేట సబ్ డివిజన్‌లో ఆర్ఎస్‌కె ఇంఛార్జిలు అందరికీ ట్రైనింగ్ నిర్వహించారు.

కొవ్వూరు రైల్వే స్టేషన్ పరిశీలన

ప్రజాశక్తి - కొవ్వూరు

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ రైల్వే ఇంజనీరింగ్ అధికారులతో కలిసి బుధవారం స్థానిక రైల్వేస్టేషన్‌ను పరిశీలించారు. రానున్న గోదావరి పుష్కరాల నేపథ్యంలో రైల్వే స్టేషన్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ఆరా తీశారు. ప్రస్తుతం ఉన్న రైల్వే స్టేషన్ భవనం పై కప్పు పెచ్చులూడి పడుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు ఆయనకు వివరించారు. భవనం పునర్నిర్మాణం లేదా మరమ్మతులు చేపట్టాల్సి ఉందన్నారు. ఒకటి, రెండు ప్లాట్‌ఫామ్‌లను ఆయన పరిశీలించారు. రైల్వే పరిరక్షణ సమితి సభ్యులు కరోనా విపత్తుకు ముందు ఆగిన 34 ఎక్స్‌ప్రెస్‌లను పునరుద్ధించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

ప్రజా నాయకుడు జక్కంపూడి

ప్రజాశక్తి - కొవ్వూరు

పేదల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసిన ప్రజానాయకుడు మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్‌రావు అని వైసిపి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. బుధవారం దొమ్మేరు గ్రామంలో జక్కంపూడి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేశారు. పేదలకు పండ్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ తలారి వెంకటరావు, నాయకులు ముదునూరి నాగరాజు, సుంకర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్‌ను కలిసిన ప్రసాద్

ప్రజాశక్తి - కొత్తపేట

రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడిపూడి సత్తిబాబును కొత్తపేట టిడిపి నాయకులు బొక్కా ప్రసాద్ రాజమహేంద్రవరంలోని ఆయన స్వగృహంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లి పాల ప్రాముఖ్యతను గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎఎన్ఎంలు వివరించారు.

ఆలమూరు: అప్పుడే పుట్టిన శిశువుకు తొలి అరగంటలోనే తల్లిపాలు పట్టించడం ద్వారా తొలి టీకాలా పనిచేస్తుందని ఐసిడిఎస్ ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా రీజనల్ జాయింట్ డైరెక్టర్ సుజాతారాణి అన్నారు. జొన్నాడలో తల్లిపాల వారోత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో కోనసీమ జిల్లా ఐసిడిఎస్ పీడీ బి.శాంతకుమారి, కొత్తపేట సిడిపిఒ ఎ.గజలక్ష్మి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్:** పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమతంతో సమానమని అమలాపురం సిడిపిఒ రమదేవి అన్నారు. బుధవారం నడిపూడి గ్రామ పంచాయితి పరిధిలో అంగన్‌వాడీ సెంటర్ నందు సర్పంచ్ చెల్లుబోయిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమం లో ఉపసర్పంచ్ రంకిరెడ్డి సాంబశివరావు, సూపర్‌వైజర్ కె.విజయకుమారి, వార్డు సభ్యులు, కార్యదర్శి అనంతలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** తల్లి పాలు పుట్టిన బిడ్డకు శ్రేయస్కరం, ఆరోగ్యకరమని కపిలేశ్వరపురం సిహెచ్‌సి గైనకాలజిస్ట్ డాక్టర్ దుర్గదేవి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె.రత్నకుమారి అన్నారు. కపిలేశ్వరపురం సిహెచ్ సి వద్ద నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జె.మల్లికార్జునుడు, ఎంపి హెచ్ఎస్ నాని బాబు, గర్భిణులు, బాలింతలు, తల్లులు, పాల్గొన్నారు.

జిఒ 137 రద్దుకు డిమాండ్

ప్రజాశ క్తి - రామచంద్రపురం

విజయవాడ గవర్నర్ పేట-2 డిపోను లులూ మాల్ ఇంటర్నేషనల్ షాపింగ్ మాల్ సంస్థ కు 99 సంవత్సరాలు లీజుకిస్తూ ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జిఒ నెంబర్ 137 రద్దు చేయాలని కోరుతూ బుధవారం పట్టణంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఆర్‌టిసి ఆస్తులను నయా ఆర్థిక విధానాలలో భాగంగా ఈ ఆస్తులను ప్రయివేటు వ్యక్తులకు అప్పజెప్పే విధానాలను ప్రభుత్వాలు తీసుకొస్తున్నాయన్నారు. ఈ విధానాలను వ్యతిరేకిస్తూ రామచంద్రపురం ఆర్‌టిసి డిపోలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ లో యూనియన్ సెక్రటరీ కె.వరలక్ష్మి మాట్లాడుతూ ఈ ఆర్‌టిసి ఆస్తులను ప్రయివేటు వారికి అప్పగించే విధానాల్లో భాగంగా గవర్నర్ పేట 2 డిపోను, విద్యాధరపురం డిపోలను ప్రపంచ దేశాలలో దీవాల తీసినటువంటి లులూ మాల్ కు అప్పగించే ప్రయత్నం చేస్తూ ఈ ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం జిఒ 137 ను జారీ చేసేసింది. దీనివలన ప్రజలకు గాని సంస్థ కు గాని ప్రభుత్వానికి గాని ఎలాంటి ఆర్థిక ప్రయోజనాలు కలగవన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారు. ఈ పథకం సమర్థవంతంగా నిర్వహించాలంటే కొత్త బస్సులు కొని అన్ని కేటగిరీల్లో కొత్త నియామకాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో యునైటెడ్‌వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వివివిఎస్.నారాయణ, జాయింట్ సెక్రటరీ ఎస్సార్ బాబు, వైస్ ప్రెసిడెంట్ టి.రాజు, ట్రెజరర్ కె.మంగేష్ రావు, అఖిలభారత రైతుకూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నాయకులు భీమశంకరం, పిడి ఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్దు మిగిలిన ప్రజాసంఘాల వారు నాయకులు పాల్గొనడం జరిగింది.

నిత్యాన్నదానానికి దాతల విరాళాలు

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లికి చెందిన బొంతు శ్రీనివాస్, సుప్రియ దంపతులు అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.10,116 విరాళంగా సమర్పించారని ఆలయ సహాయ కమిషనర్ సత్యనారాయణ బుధవారం తెలిపారు. రాజమహేంద్రవరానికి చెందిన ఒడ్నం వెంకటకృష్ణారావు, వారి కుటుంబ సభ్యులు అన్న ప్రసాద ట్రస్ట్‌కు రూ.10 వేలు విరాళంగా సమర్పించారన్నారు. ఈ సందర్భంగా దాతలకు స్వామి వారి చిత్రపటాలు, ప్రసాదాలు అందజేశారు.

వెంకన్న ఆలయ అభివృద్ధిపై మంత్రి లోకేష్‌తో చర్చలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి, యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు కల్పనపై మంత్రి నారా లోకేష్‌తో ఎంఎల్ఎ బండారు సత్యానందరావు చర్చించారు. ఉండవల్లిలోని మంత్రి నివాసంలో ఎంఎల్ఎ బండారు సత్యానందరావు బుధవారం యువనేత బండారు సంజీవ్ తో కలసి మర్యాదపూర్వకంగా కలిశారు వాడపల్లి అభివృద్ధి అంశమై మంత్రి లోకేష్‌తో ఎంఎల్ఎ మాట్లాడారు. ఆలయంలో మూడు రోజులపాటు జరిగిన పవిత్రోత్సవాలు గురించి వివరించి స్వామి వారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. ప్రసాద్ స్కీం లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ఎంఎల్ఎ విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేష్ సానుకూలత వ్యక్తం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలో పలు వార్డులకు మంజూరైన సుమారు రూ.కోటి విలువైన పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ రాజు, వైస్ చైర్మన్ శివాజీ ఇతర అధికారులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిం చారు. మున్సిపల్ అభివద్ధి నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులతో ఈ అభివద్ధి పనులు చేపట్టారు. రామచంద్రపురం పట్టణంలోని 6, 7, 10, 11, 12, 15, 16, 17,18, 27 వార్డుల్లో అభివద్ధి శంకుస్థాపనలకు భూమి పూజ చేశారు. ముఖ్యంగా 17వ వార్డులో రూ. 77 లక్షలతో సిసి రోడ్లు సిసి డ్రైన్లు, రూ.4.63 లక్షలతో నిర్మాణం పూర్తి చేసిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. ఏడో వార్డులో రూ.15.60 లక్షలు, 12వ వార్డులో రూ.16.30 లక్షలు, పదవ వార్డులో రూ.మూడు లక్షల 85 వేలు, 9వ వార్డులో రూ.లక్షా 30 వేలు, 15వ వార్డులో రూ.8.50లక్షలు, 16 వార్డులో రెండు అభివృద్ధి పనులకు గాను సుమారు రూ.9 లక్షలు, 17, 18 వార్డుల్లో సుమారు రూ.4 లక్షల పైగా నిధులు వెచ్చించారు. మొత్తం వెరసి సుమారు కోటి రూపాయల నిధులుతో భూమి పూజ పనులు చేపట్టారు. ముఖ్యఅతిథిగా హాజరైన వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోనేసంక్షేమ కార్యక్రమాలు చేపట్టిం దన్నారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో ఏడాది కాలంలోనే రామచంద్రపురం నియోజవర్గాన్ని రూ.125 కోట్లతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, వైస్ చైర్మన్ శివాజీ, మున్సిపల్ కమిషనర్ రాజు, డిఇ శ్రీకాంత్, ఎఇలు సునీల్, ప్రభాకర్ రావు, ఆయా వార్డు కౌన్సిలర్లు, కూటమి పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాల్లో పాల్గొన్న చైర్‌పర్సన్, కమిషనర్ తదితరులు

ఆర్ఒ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం మండలంలోని వెదురుమూడి పాల కేంద్రం వద్ద బుధవారం ఒఎన్‌జిసి, సహకారంతో స్నేహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్మించనున్న బిల్డింగులో ఆర్ఒ ప్లాంట్ నిర్మాణానికి రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. రూ 9.70 లక్షలతో నిర్మించనున్న ఆర్ఒ ప్లాంట్ కు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వేగుళ్ల మాట్లాడుతూ వీటి నిర్మాణంతో ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ఛైర్‌పర్సన్ కె.స్వర్ణలత, మండల టిడిపి అధ్యక్షులు బలవ రెడ్డి సత్తిబాబు, గ్రామ టిడిపి అధ్యక్షులు బోణం నాని బాబు మాజీ సర్పంచ్ ఇళ్ల రాంబాబు, ఎ.బూరయ్య, బండారి స్వామి నాయుడు కార్యదర్శి శారద, విఆర్ఒ ప్రసాద్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 4వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు,రాజమండ్రి
O.S.No. 430/2015

Between-
Dommeti Sri venkateswara Rao (died)
Dommeti Rama subrahmanya vara prasad rao and Others ...**Plaintiffs**
And
Pallela Ramana And Others
...**Deffendants**

D5. Challa Srinu, S/o. Satyanarayana, Hindu, resident of D.No.8-136/39, Ramana Doraveedhi, Gokavaram Village and Mandal, East Godavari District.
D6. Karri Ramadevi, D/o. Satyanarayana, Hindu, resident of D.No.8-136/39, Ramana Doraveedhi, Gokavaram Village and Mandal, East Godavari District.

పై నెంబరు దావాలో 5,6 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది.13-08-2025** సం॥రం తేదీ ఉదయం **10.30ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **నామా సత్యనారాయణ**
06-08-2025 అడ్వకేట్,రాజమండ్రి

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE KAKINADA
E.P. No.316 / 2021 IN ARC NO. 233 / 2019

Between:
M/s Shiram City Union Finance Ltd., Peddapuram Branch,
Rep. by its Asst. Genaral Manager & G.P.A Holder
D.Ram Mohan, Regional Manager Zonal Office, RAJAHMUNDRY
... Decree Holder
And
1.Ketha Ramana
2.Annabathula Srinivasa Rao
.....Judgement Debtors

JDR1: Ketha Ramana, S/o Abbulu, Age: 34 Years, D.No.1-62, Gollapeta, Valasapakala, Kakinada,Kakinada J.C.J.C

పై నెంబరు అమలు గ్రంథములో 1వ JDR అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటిసులు పంపినను తీసుకొనక ఉద్దేశ్యపూర్వకముగా కాలయాపన చేయు చున్నారు. కావునా శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. **12-08-2025** తేదీకి వాయిదా వేసియున్నారు. కావునా మీరు ఆరోజు **ఉదయం 10.30 ని॥లకు** మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షముగా మీరు తీర్మానితులు అవుదురు.
(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
Gurram Srimannarayana Swami
Gurram Atchyutha Satya Sai Jyothi
Advocates, Kakinada
Cell No. 9866191397

వేలం ప్రకటన
మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు, రాజమహేంద్రవరం
E.P. No. 69/2016
O.S. No. 106/2016

Between:
Akella Srinivasa Rao, S/o. late Venkata Sastry, Hindu, aged 17 years, resident of D.No. 16-2-2/F, F.No. 401, Sai Uday Kiran Apartments, I.V.Sastry Street, Sri Ram Nagar, Rajahmundry ***...DHr***
AND
1. I.Mallidi Leelavathi, W/o. late M.V.Rama Reddy, Hindu, aged 30 years, resident of D.No. 10-1/18, High School Road, Kutukuluru JCJ.
2. Mallidi Naga Sivani, D/o. late M.Rama Reddy, Hindu, aged 12 years, D.No. 10-1/18, High School Road, Kutukuluru JCJ.
(the second defendant being minor represented by their mother natural guardian first judgement debtor)
...1, 2 JDrs

పై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్స్ తాలూకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి సమక్షంలో **ది. 22-8-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల** లగాయితు బహిరంగ వేలం జరుగును. కావలసిన వారు వచ్చి పాడుకొనవచ్చును. పాట షరతులు కోర్టు నజారత్ గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

వేలం ఆస్తి వివరములు

East Godavari District, Rayavaram Mandal, Ramachandrapuram Sub - Registry, Vedurupaka, Rayavaram Village, Block No. 7, D.No. 7-198, on eastern side of Tiled House of Vacant site is an extent of 315. 1/4 Sq. undi-vided and unspepified share yards of vacant site and bounded by:
EAST: Panchayath Lavatories - 69.06, **WEST:** Tiled house of Padala Satyanarayana - 60.00, **NORTH:** Pantha Bodhi - 41.00, **SOUTH:** Common pathway - 41.00
Within the above boundaries an extent of 315. 1/4 Sq. undivided and unspepified share yards of site with all easementary rights.

DHR విలువ: 80,000-00
అమీనా విలువ: 5,25,000-00
మార్కెట్టు విలువ: 3,78,600-00
JDr విలువ: *ఇవ్వలేదు*
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
యిన్నమూరి బాలసుబ్రహ్మణ్యం
అడ్వకేట్, అజంతా హోటల్ దగ్గర, మెయిన్‌రోడ్, కోటగుమ్మం, రాజమండ్రి, సెల్: 9700845909

మహారాజశ్రీ సివిల్ జడ్జీ (సినియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో
I.P.12/2025

Between:-
kasireddi Srinivasa Rao **...petitioner**
And
Bokka Vishnu Veera Brahmayya & 8 others
...Respondants

యీ నెంబరు I.P లో పై పిటిషనరును Insolvent గా Declare చేయించమని కోరుచూ ఈ నెంబరు I.P దాఖలు చేసినారు. సదరు I.P.లో శ్రీ కోర్టు వారు General Notice Order వేయగా సదరు I.P ని **11-08-2025 వ** తేదీకి వాయిదా వేసినారు. సదరు Respondant's మరియు ఎవరికైననూ అక్షేపనలు వున్నచో శ్రీ పై కోర్టు వారు ఎదుట వాయిదా తేదిన ఉదయం **10:30 గం॥లకు** హజరై తెలుపుకోనవలెను.
వాయిదా తేదీ 11-08-2025
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
చింతపల్లి అజయ్ కుమార్
అడ్వకేట్,విద్యుత్ నగర్,
అమలాపురం అమలాపురం
05-08-2025 Cell: 98498 64699

మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రత్తిపాడు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు
E.P. No. 21/2023, O.S. No. 11/2021

బిట్వీన్:
శ్రీమతి కీర్తి సునీత, భర్త: రామ జోగేశ్వరరావు, వయస్సు 40 సంవత్సరాలు, డో.నెం. 49-53-20/23, దివ్యశక్తి అపార్టుమెంట్స్, బాలయ్య శాస్త్రి లేఅవుట్, విశాఖపట్నం.
మరియు
శ్రీమతి కంచుస్తంభం శారద, భర్త: వెంకట సత్యప్రసాద్, వయస్సు 59 సంవత్సరాలు, డో.నెం. 3-5-911, ఎ.ఐ.టి.యు.సి. లైన్, హిమాయత్ నగర్, హైదరాబాద్.

ప్రకటన

పై అమలు గ్రంథంలో డిక్రీ హోల్డర్ అయిన కీర్తి సునీత, జడ్జిమెంట్ డెటార్ అయిన కంచుస్తంభం శారద గారి పైన పై కోర్టులో షెడ్యూల్డు ఆస్తిని తన పేరుమీద రిజిష్ట్రీ చేయమని పిటిషన్ పెట్టుకొనగా, శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్ని నోటీసులు పంపించినా తీసుకోకుండా తప్పించుకొనుచున్నారు. కావున ఈ నోటీసు ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 14-08-2025న వాయిదా ఉన్నది.** ఆరోజున ప్లీడరు గారి ద్వారా గాని, స్వయంగా గాని వచ్చి మీ ఆక్షేపణలు తెలుపుకోవలసిందిగా కోరుచున్నాము. లేని ఎడల ఈ అమలు గ్రంథం మీ పరోక్షమున తీర్మానించబడును.
చెలంకూరి రామకృష్ణ, అడ్వకేట్
ప్రత్తిపాడు, సెల్: 7013902939

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపాల్ సివిల్(సీనియర్ డివిజన్) జడ్జి వారి కోర్టులో
O.S.No.95/2013

Between:-
1. యాళ్ల వెంకట రామ్మోహన రావు& వగైరా **...వాది**
మరియు
1. శ్రీ విజ్జు రవికుమార్
8. శ్రీమతి కసుకుర్తి గీత దేవి & వగైరా **...ప్రతివాదులు**
టు.
8. శ్రీమతి కసుకుర్తి గీత దేవి,భర్త.వీర వెంకట సూర్యనారాయణ, వయసు.44సం॥లు, రాజమండ్రి.

పై నెంబరు దావాలో 8వ ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టువారు దావా సమన్లు పంపించుచున్నప్పటికి వాటిని మీరు తీసుకోకుండా ఉద్దేశపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సబ్ స్టిట్యూట్ సర్వీస్ ద్వారా దావా సమన్లు అమలుపరచుటకు ఉత్తర్వులు ఇచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియచేయటమైనది. కావున మీరు **ది.11-08-2025వ తేదీ.ఉ.10-30ని॥లకు** కోర్టు వారి సమక్షమున స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని, పై కోర్టు వారి ఎదుట హాజరు అయి, మీ ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది. 11-08-2025
ఎన్.సూర్యనారాయణ
కొవ్వూరు. అడ్వకేట్, పాతపేట
తేది.06-08-2025 కొవ్వూరు

వేలం ప్రకటన
మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో
E.P. 57/2015 in O.S 3/2014 SCJ Narsipatnam

Between:-
Sri Chelluri Sattibabu, S/o Rajababu Hindu, Age 48 years, Business. Kapu Veedhi, 7th Ward, Narsipatnam Town and Municipality, Vizag of narsipatnam Dist **...DHR**
And
Sri Medisetti Aruna Kumar, S/o Sai Venkatareddy Naga Kumar, Hindu, Age 40 years, Business Gabbalavaripalem, Kodurupadu (PO),Allavaram Mandal, Dr. B.R.A.Konaseema of Amalapuram Dist **...JDR**

పై నెంబరు డిక్రీ బాకీ వసూలుకు గాను JDR తాలూకు JDR కు సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు గల షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని DHR వేలంకు తీసుకొని వచ్చుచున్నారు. సదరు వేలం పైకోర్టు వారి ఎదుట వాయిదా తేది **ది.18-08-2025** సం॥న ఉదయం**10.30** గం॥ లగాయితు జరుగును. పాటలో పాల్గొనదలచిన వారు DHR అడ్వకేటు గారి ఆఫీస్ లో వివరములు తెలుసుకొనవచ్చును.

షెడ్యూల్

తూర్పుగోదావరి జిల్లా. ప్రస్తుతం Dr. B.R.A. Konaseema Dist., అల్లవరం సబు రిజిస్ట్రార్ లో చేరిన అల్లవరం మండలం, అల్లవరం గ్రామం తాలూకు కోడూరుపాడు పంచాయతీలోని Zeroity Dry R.S.No.170/1 an Ac. 0.15 Cents Westeran Side of North an extent of Ac 0-03 3/4 or cts 186.5 Sq. yards or 152.46 sq. meters site and D.No.5-1, Tiled House Westeran side of North House part. Boundaries as follows:
East:- House part Chavadi of Medisetti Sai Venkatareddy Naga Kumar;
South:- Joint Chavadi in between Medisetti Satyanarayana and this Property;
West:- Remaining site (Road);
North:- Site of Nadimpalli Subbaraju. with all easement rights etc.
DHR Value: 3,00,000/-
Amina Value:
JDR Value:
R.D.V.G.V.Prasad
Advocate for DHR
Amalapuram Narsipatnam
05-08-2025 Cell: 80747 06152